కూకట్‌పల్లిలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ

హైదర్‌నగర్ అంబీర్ చెరువు కట్టపై మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రాయదుర్గం పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 9 : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి నల్లచెరువు గట్టుపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన పార్కులను తీర్చిదిద్దామని , మరిన్ని పార్కులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఈ గోవర్ధన్, ఏఈ పవన్, స్థానిక నేతలు సంతోష్, ప్రభాకర్, విష్ణు, తదితరులు ఉన్నారు.

● బాలాజీనగర్ కాలనీలో..కాలనీలు, బస్తీలలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని కార్పొరేటర్ పగుడాల బాబురావు, సర్కిల్ ఉప కమిషనర్ రమేశ్‌లు పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగంగా బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో మొక్కను నాటి నీరు పోశారు.

● కేపీహెచ్‌బీ కాలనీలో..భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే.. మొక్కలు నాటి కాపాడుకోవాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ శివాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

● మియాపూర్ : స్వచ్ఛత పరిశుభ్రతను కేవలం రోజులకే పరిమితం చేయకుండా ఈ స్ఫూర్తిని ముమ్ముందుకు కొనసాగించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ అంబీర్ చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డీసీ కృష్ణయ్య, మోహన్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు , వైద్యాధికారి మమతలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.

● మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కార్పొరేటర్, బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లలో కార్పొరేటర్‌లు రోజాదేవి, వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.



బాచుపల్లి తెలుగుయూనివర్సిటీలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్

● శేరిలింగంపల్లి: పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మొక్కలు నాటాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోపన్‌పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాలులో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఉపకమిషనర్ రజనీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన మొక్కలు నాటారు.

● బాలానగర్: మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం అని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఏఎల్ పార్క్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, ఎస్ఆర్డీజీ పాఠశాల విద్యార్థులతో పలు రకాల మొక్కలు నాటి నీళ్లు పోశారు.

● ఫతేనగర్ డివిజన్ పరిధి భరత్‌నగర్ కాలనీలో హెచ్ఐజీ పార్క్‌లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ మొ క్కలు నాటి నీరు పోశారు. ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జమీల్, విజయ్‌కుమార్, సురేశ్ నా యుడు, సుదర్శన్‌రెడ్డి, సాంబశివారెడ్డి పాల్గొ న్నారు.

● దుండిగల్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం దుండిగల్ మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఆయా వార్డుల్లో పర్యటించారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజును డ్రై డేగా జరుపుకుంటున్న నేపథ్యంలో ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పాతటైర్లు,కొబ్బరి చిప్పల వంటివి ఉండకుండా చూడాలన్నారు.

● నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 20వ డివిజన్ పరిధిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మెగా ప్లాంటేషన్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి,కమిషనర్ రామకృష్ణారావు,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కార్పొరేటర్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి హెచ్ఏఎల్ పార్క్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ శిలీష, డీసీ రమేశ్

మియాపూర్ డివిజన్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఆదివాసీయుల చిత్రాలు అద్భుతం

చిత్రాలను తిలకిస్తున్న మంత్రి సీతక్క

కొండాపూర్, ఆగస్టు 9 : ఆదివాసుల జీవిత విశేషాలను అందమైన చిత్రాల రూపంలో బంధించిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ సతీశ్‌లాల్ అంధేకర్ శుక్రవారం మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 'ట్రైబ లోగ్రఫీ' పేరిట ప్రత్యేక చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రపంచ ఆదివాసీయుల దినోత్సవాన వారి జీవిత విశేషాలతో కూడిన చిత్ర ప్రదర్శనను తిలకించడం సంతోషంగా ఉందన్నారు. ప్రదర్శనలోని చిత్రాలను చూస్తుంటే చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో 100 చిత్రాలను ఈ నెల 14వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాంగ్వేజ్ అండ్ కల్చర్ విభాగం డైరెక్టర్ మామిడి హరికిష్ణ, అనురాధరెడ్డి మధుకర్, అమిత తల్వార్, దైవజ్ఞ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

భాషపై మమకారంతో కదిలే అక్షరాలకు ప్రాణం

మాదాపూర్, ఆగస్టు 9: తెలుగు భాష అంతరించిపోతున్న ఈ రోజుల్లో తెలుగు భాషపై ఉన్న మక్కువతో కదిలే అక్షరాలకు ప్రాణం పోశాడు. క నుంచి క్ష వరకు కదిలే అక్షరాల మాలిక కళాక్షరిక పేరుతో ఓ పుస్తకాన్ని రచించాడు మోతీ నగర్‌కు చెందిన శశి గుడూరు. తెలుగు భాషపై మమకారంతో అనురక్తి పెంచడానికి కళాక్షరిక పేరుతో గుడూరు శశి చేసిన ప్రయత్నం అందమైన తెలుగు అక్షరాలను తాకి అనుభూతి చెందేలా సృజనాత్మకత రీతిలో చిత్ర లిపిక అచ్చులతో కూడిన అక్షరాకృతుల ప్రయోగాత్మక పుస్తకాన్ని కళాత్మకంగా ఆవిష్కరించిన తీరు అద్భుతమని చెప్పాలి. శుక్రవారం తెలంగాణ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఐజీపీ రమేశ్ మస్తీపురంను కలవడంతో ఆయన తెలుగు భాష పుస్తకాన్ని చదివి కదిలే అక్షరాలను చూసి ముగ్ధుడై శశి గుడూరును అభినందించారు.

ముగిసిన సదస్సు

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వీఎన్ఆర్ వీజేఐఈటీ కళాశాల ప్రతినిధులు

దుండిగల్, ఆగష్టు 9: నగరశివారు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,ప్రగతినగర్ పరిధిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాల వేదికగా 'అడ్వాన్సెస్ ఇన్ కంప్యూటర్ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్' (ఐసీఏసీఈసీఎస్-2024) పేరిట రెండు రోజుల పాటు ఆన్‌లైన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది . ఐదో విడతగా జరిగిన ఈ సదస్సు ప్రారంభోత్సవానికి గ్రీస్‌లోని పిరెయాస్ విశ్వవిద్యాలయానికి చెందిన డా.జార్జ్ షిక్రిన్జస్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, సదస్సు ముగింపు కార్యక్రమంలో జేఎన్‌టీయూ సీనియర్ ప్రొఫెసర్ డా.ఏ.గోవర్ధన్,బల్గేరియాకు చెందిన డా.రౌమియానా కౌంచవా,టీసీఎస్‌కి చెందిన పెద్దిగారి బాలప్రసాద్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలానగర్ : విద్యుత్ మరమ్మతు పనులు, చొట్ల కొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు.

మియాపూర్:విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో 11 కేవీ గోకరాజు ఫీడర్ పరిధిలో గోకరాజు కళాశాల, మయూరినగర్ పార్ట్, ప్రాంతాలలో శనివారం ఉదయం 10:30-11 వరకు, 11 కేవీ రెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలో రెడ్డి కాలనీ, బీకే ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

మాదాపూర్: ఫీడర్ మరమ్మతుల కారణంగా చందానగర్ పరిధిలోని పలు ఫీడర్‌లో తాత్కాలికంగా విద్యుత్‌కు అంత రాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు.

మొక్కలతోనే మానవ మనుగడ

మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,ఆగస్టు9: వృక్షాలు లేనిదే మానవుని మనుగడ లేదని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాయత్రీనగర్ లో సున్నం చెరువు పార్కులో కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం తమ వంతు బాధ్యతగా గుర్తించాలన్నారు.సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంజీవ రెడ్డి, బొల్లుశ్రీనివాస్‌రావు,రోణంకి జగన్నాథం,విన య్‌గౌడ్, మాధవచారి, రవీందర్ రెడ్డి, గుత్తి రామకృష్ణ,సత్యనారాయణ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ : స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వివేకానందనగర్ డివిజన్ పరిధిలో పారిశుధ్య చర్యలను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు శుక్రవారం పరిశీలించారు. శ్రావణమాస తొలి శుక్రవారాన్ని పురస్కరించుకుని డివిజన్‌లోని ఆలయాల వద్ద ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలను సిబ్బందితో చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, వాహీద్, దివ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

మియాపూర్ , ఆగస్టు 9 : ప్రైవేట్ హాస్టళ్ల నిర్వాహకులు నిబంధనలను పాటించి నేరాల నియంత్రణలో భాగస్వామ్యం కావాలని పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు సూచించారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు 60 హాస్టళ్ల నిర్వాహకులకు సీఐ విజయ్‌వర్ధన్ నేతృత్వంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాస్టళ్ల పరిసరాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పార్కింగ్ ప్రదేశాలు ఉండాలని, విద్యార్థులు గుర్తింపుకార్డులు ఉండాలని, వారు ఎప్పుడు వస్తున్నారు, వెళ్తున్నారు అనే రికార్డులు ఉండాలని, పోలీస్‌శాఖ నిభందనల బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు.

జేఎన్‌టీయూహెచ్‌లో తీజ్ వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 9 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం గిరిజన దినోత్సవంతో పాటు తీజ్ వేడుకలలో భాగంగా తీజ్ బోరా ఏర్(నానబెట్టిన గోధుమలను బుట్టలో వేయడం) వేడుక సందడిగా సాగింది. బంజారా యువతులు ఉపవాస దీక్షతో తొమ్మిది రోజులు నిష్టగా మేరామ యడిను, సేవాలాల్ మహారాజ్‌ను పూజించడం జరుగుతుంది. ముఖ్య అతిథులుగా బంజారా విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు ధరావత్ నరేందర్ నాయక్, లాకావత్ భానుప్రకాశ్ నాయక్ హాజరయ్యారు. రీసర్చ్ స్కాలర్స్ అభినవ్, పద్మావతి, వర్సిటీ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షుడు ధరావత్ వినోద్‌నాయక్, లైలా, ప్రణీత, అనూష, వర్ధిని, కళ్యాణి, ఆకాష్, యాకుబ్, సురేశ్, సింహాద్రి, శ్రీకాంత్, భరద్వాజ్, రాహుల్ పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణపై ప్రజాభవన్‌లో ఫిర్యాదు

కుత్బుల్లాపూర్,ఆగస్టు9: సుభాశ్‌నగర్ డివిజన్ పరిధి కృషి కాలనీ ప్రధాన రోడ్డులో గణేశ్ బ్రదర్స్ బట్టల షాపు యజమాని ఇటీవల తను నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి రోడ్డు స్థలాన్ని ఆక్రమించడంపై కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ శుక్రవారం జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రోడ్డు స్థలంపై ఆక్రమణకు గురికావడంతో కాలనీలకు వెళ్లే వాహనదారులకు భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, దీనికి తోడు విద్యుత్ స్తంభాన్ని తొలగించేందుకు సహకరించిన విద్యుత్ అధికారులతో పాటు అక్రమ నిర్మాణంపై మౌనంగా ఉన్న కుత్బుల్లాపూర్ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులపై విచారణ తీసుకొని న్యాయం చేయాలని కాలనీవాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కొంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్,ఆగస్టు 9: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులో అంతర్గత మౌలిక సదుపాయాల కల్పనకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టారు. 1వ వార్డు అపర్ణకాలనీలో సీసీరోడ్డు నిర్మాణాలకు రూ.49 లక్షలు, 4వ వార్డు మొగుల్లకుంటలో రూ.30 లక్షల వ్యయంతో శ్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు అదమ శకుంతల, మడమశెట్టి సువర్ణతో పాటు పార్టీ శ్రేణులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చైతన్యాన్ని పెంచే కవితా సంపుటి 'యాలై పూడ్సింది'

కొండాపూర్, ఆగస్టు 9 : పీడిత వర్గ చైతన్యం, దళిత్ ఈస్తటిక్స్, బహుజన దృక్పథం, సామాజిక ఉద్యమ తాత్వికత నిండిన కవిత్వం కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు రచించిన 'యాలై పూడ్సింది' కవితా సంపుటిలో ఉందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల విద్యార్థుల కోసం శుక్రవారం నిర్వహించిన 'టాక్ ఆఫ్ ది బుక్' కార్యక్రమంలో పాల్గొని హెచ్‌సీయూ నుంచి అంతర్జాలం ద్వారా ఆయన ప్రసగించారు. ఏభై రెండు వచన కవితలతో వెలువడిన ఈ పుస్తకానికి 2022లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందన్నారు.

దోమలను నియంత్రించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 9 : లార్వా దశలోనే దోమలను నియంత్రించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్‌లో ఫ్రైడే...డ్రైలో భాగంగా నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దోమలను లార్వా దశలోనే నియంత్రించడానికి క్రమం తప్పకుండా చర్యలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. ఎస్ఎస్ మనోహర్‌రెడ్డి, ఏఎంసీ ఖదీర్, ఎంటమాలజీ సిబ్బంది నరేశ్, ఎస్ఆర్‌పీ వినయ్‌కాంత్‌రెడ్డి, శివ, సుజాత, ప్రియాంకతో పాటు కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

మియాపూర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎన్‌క్లేవ్‌లో ఎస్ఆర్ ఫార్చ్యూన్ హైట్స్ కాలనీ వాసుల సౌకర్యం కోసం నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్,ఆగస్టు9: దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్, ఇందిరమ్మ కాలనీలోని శ్రీనడిగడ్డ నాగుల ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి నూతన విగ్రహం,ధ్వజస్థంభం ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్లు శంభీపూర్‌కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'అన్‌డిసిప్లియర్డ్' చిత్రప్రదర్శన

కొండాపూర్: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో క్రీ.పూ 3500 సంవత్సర కాలం నాటి జ్ఞాపకాలను నేటి తరానికి చూపిస్తూ, కనువిందు చేసే అద్భుత చిత్రాలతో కళాకారులు శ్రీనివాస బాబు అంగరా 'అన్‌డిసిప్లియర్డ్' పేరిట ప్రత్యేక చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

వ్యక్తి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట, ఆగస్టు 9: కుటుంబకలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట భూదేవిహిల్స్‌కు చెందిన సాగర్(32)కు బాలాపూర్‌కు చెందిన చామంతితో మూడేళ్లక్రితం వివాహమైంది. దంపతుల నడుమ గొడవలతో నాలుగునెలల క్రితం పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. అప్పటినుంచి దంపతులు వేరుగా ఉంటున్నారు. నేపథ్యంలో ఈనెల 5న సాగర్ పురుగులమందు తాగి చనిపోయాడు. సాగర్ తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

విద్యుత్‌షాక్‌తో కార్మికుడి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 9 : కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఎస్ఐ సుమన్ తెలిపిన వివరాల ప్రకారం..ఛత్తీస్‌గడ్ రాష్ట్రం, బోలాడ్ గ్రామానికి చెందిన తేజ్‌నాథ్(26) బతుకుదెరువు కోసం కూకట్‌పల్లి బాలాజీనగర్ కాలనీలో నివసిస్తూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. నిర్మాణంలో ఉన్న భవనంలో మెటీరియల్ షిఫ్టింగ్ పనులు చేస్తుండగా తేజ్‌నాథ్ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు యజమానికిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that **M/s. Hydromacs Hydraulics,** a partnership firm being rep. by its Managing partners 1. Mr. Raghu Saikumar & 2. Mr. Shaik Nayeem is proposing to mortgage the below mentioned property in favor of my client M/s, Axis Bank Ltd. having its office at Ranigunj, Hyderabad in order to avail a loan facility from my client. That the said mortgagor has represented that, it has lost the original link document No. 4413/1983 dated 15.06.1983 executed by Sri Venkateshwara Co-operative Industrial Estate, Balanagar, Hyderabad rep. by its Secretary Mr. P. Ratanlal Jian in favour of Mr. Ashok Kumar Tibrewala. Further it represents that there are no pending suits/ cases or any other third party claims/ disputes whatsoever in respect of the subject property. This notice is caused calling for any claims, objections whatsoever. In the event of any such claim/objection etc. they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Shed bearing Plot No. 17 (PTIN No. BLRO6Z0103), IALA, consisting of Ground, First and Second floors having a total built up area of 9270 Sq. Feet along with land admeasuring 1000.0 Sq.yards or 836.0 Sq.meters in Survey Nos. 712part & 714 Part, situated at Kukatpally Village, Kukatpally Mandal, Medchal -Malkajgiri District and bounded by:- North: 40 feet wide road, South: Plot No.16, East: 60' wide road, West: Plot No. 18.

Sd/- **K. RAJA GOPAL REDDY**
& Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments,
Lane beside to Hotel Central Park
Hyderaguda, Hyderabad -29.
Ph: 040-23210728,9866313940